www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 18 జులై 2025

5

పశ్చిమ గోదావరి

కురిసింది వాన..!

ఆచంటలో కురుస్తున్న చిరు జల్లులు

ప్రజాశక్తి - ఆచంట

మండలంలో గురువారం మధ్యాహ్నం ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై చిరుజల్లులు కురిశాయి. గత 15 రోజులుగా వర్షం కురవ-పోవడంతో ఎండ వేడిమికి తట్టుకోలేక వృద్ధులు, చిన్నారులు, ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. ఇటు వర్షాలు లేక సార్వా పనులు మందకొడిగా సాగుతున్నాయి. గురువారం కురిసిన వర్షంతో జనం ఉపశమనం పొందారు. వర్షాలు మరింత కురిస్తే తమకు ఉపయోగకరమని రైతులు చెబుతున్నారు.

బదిలీల గారడీ..!

ఇంకా పూర్తికాని సచివాలయ ఉద్యోగుల బదిలీలు

ఇష్టానుసారంగా అధికారుల వ్యవహార శైలి

పదేపదే జాబితాలు మారుస్తూ ఉద్యోగులకు నరకం

ఏఒక్క నిబంధనా పాటించకుండా అడ్డగోలుగా ముందుకు

రెండు జిల్లాల్లో 8 వేల మందికిపైగా ఉద్యోగులతో ఆటలు

ప్రేక్షక పాత్రకు పరిమితమైన ఇరు జిల్లాల కలెక్టర్లు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల వ్యవహారం గారడీగా మారింది. నిబంధనలు, జిఓలతో సంబంధం లేకుండా జిల్లా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు ఇలా ఏఒక్క విభాగంలోనూ బదిలీల పర్వం సాఫీగా సాగిన పరిస్థితి లేదు. జాబితాలు విడుదల చేయడం, మళ్లీ వెనక్కి తీసుకోవడం, ఒకసారి ఒకస్థానం, మరోసారి ఇంకోస్థానానికి బదిలీ చేస్తూ అడ్డగోలుగా వ్యవహరించిన పరిస్థితి కన్పించింది. ఈ నెల ఐదో తేదీకే పూర్తికావాల్సిన సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ నేటికీ కొనసాగుతుండటం గమనార్హం. ఇప్పటికీ సచివాలయ ఉద్యోగులు ఆయా శాఖల కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1100కుపైగా గ్రామ, వార్డు సచివాలయాలు ఉండగా, 8,500 మందికిపైగా ఉద్యోగులు 11 శాఖలకు సంబంధించి ఉన్నారు. జూన్ 12న సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు నోటిఫికేషన్ను ప్రభుత్వం విడుదల చేసింది. జులై నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించింది. పూర్తి కాకపోవడంతో జులై ఐదో తేదీకి పూర్తి చేయాలని చెప్పింది. అయితే ఇప్పటికీ పూర్తికాని పరిస్థితి నెలకొంది. సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీల విషయంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు సరిగా చేయలేదని తొలుత విడుదల చేసిన జాబితాను నిలిపివేసి జిల్లా పరిషత్ అధికారులకు అప్పగించారు. జిల్లా పరిషత్ అధికారులు రూపొందించిన జాబితా సైతం ఇష్టానుసారంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తాయి. తొలి జాబితాలో వచ్చిన స్థానాలు మార్చేసి ఇష్టానుసారంగా స్థానాలు కేటాయించడంపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మహిళా పోలీసులకు సంబంధించి సైతం జాబితా విడుదల చేసి నిలిపివేసి మరోసారి ప్రక్రియ నిర్వహించారు. డిజిటల్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంల బదిలీలకు సంబంధించి అనేక ఇబ్బందులు వచ్చాయి. బదిలీలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అధికారులెవ్వరూ పాటించలేదు. వికలాంగులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు, స్పౌజ్ కేసులకు సరిగా అమలు చేయలేదు. ప్రజాప్రతినిధులు చెప్పారంటూ అడ్డగోలుగా ముందుకు సాగారు. దీంతో ఇప్పటికే సచివాలయ ఉద్యోగులు పిజిఆర్ఎస్కు వచ్చి జిల్లా అధికారులను కలుస్తున్నారు. ఆయా శాఖల కార్యాలయాల వద్ద సచివాలయ ఉద్యోగులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి ఉంది. మంచి ర్యాంకు ఉన్నా వందల కిలోమీటర్ల దూరంలో వేశారని, సరైన ర్యాంకు లేనివారికి మంచిస్థానాలు కేటాయించారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. సచివాలయ ఉద్యోగుల బదిలీల వ్యవహారంలో కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలు పాటించకుండా అధికారులు వ్యవహరించిన తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ప్రేక్షక పాత్రకు పరిమితమైన జిల్లా కలెక్టర్లు

సచివాలయ ఉద్యోగుల బదిలీల వ్యవహారం అడ్డగోలుగా సాగుతున్నా, ఇరు జిల్లాల కలెక్టర్లు పట్టించుకోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ ఒత్తిళ్లకు కలెక్టర్లు సైతం తలొగ్గారనే చర్చ ఉద్యోగుల్లో సాగుతోంది. ప్రభుత్వ నిబంధనలు పాటించాలంటూ అధికారులకు జిల్లా కలెక్టర్లు ఎందుకు ఆదేశాలు ఇవ్వలేదనే ప్రశ్నకు సమాధానం లభించడంలేదు. చాలా మంది ఉద్యోగులతో అధికారులు బంతాట ఆడుకున్న పరిస్థితి ఉంది. జిల్లా అడ్మినిస్ట్రేషన్లో ఏర్పడిన సమస్యలను పరిష్కరించడంలో కలెక్టర్లు సరైన చొరవ చూపడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా సచివాలయ ఉద్యోగుల బాధలు పట్టించుకోవాలని అంతా కోరుతున్నారు. లేకపోతే భవిష్యత్తులోనూ బదిలీల వ్యవహారం అడ్డదిడ్డంగా నడిచే పరిస్థితి ఉంది.

పొలాల్లోకి విద్యార్థుల బస్సు బోల్తా

నలుగురికి బలమైన గాయాలు

పలువురికి స్వల్ప గాయాలు

ఆపద్బాంధవులైన రైతులు, వ్యవసాయ కూలీలు

తప్పిన పెనుప్రమాదం



విద్యార్థినిని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ రాధాకృష్ణ

ప్రజాశక్తి - తణుకు

'వాళ్లంతా పొరాలు, ఇతర విషయాల గురించి కబుర్లు చెప్పుకుంటున్నారు. తాము ప్రయాణిస్తున్న బస్సు రయ్యిమంటూ వెళ్తుండటంతో మరో 20 నిమిషాల్లో గమ్యం చేరుకుంటామనే ఆలోచనలో ఉన్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా బస్సు ఓ పక్కకు ఒరుగుతూ పెద్దశబ్దంతో పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకుపోయింది. క్షణాల్లో పక్కకు బోల్తా కొట్టింది. ఒక్కసారిగా విద్యార్థుల ఆర్తనాదాలు మిన్నంటాయి. సమీపంలో పొలాల్లో పని చేస్తున్న వ్యవసాయ కూలీలు, రైతులు అప్రమత్తమై హుటాహుటిన అక్కడికి చేరుకుని బస్సు అద్దాలు పగులగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. అప్పటికే నలుగురు విద్యార్థులకు బలమైన గాయాలవ్వడం, మిగిలిన వారికి స్వల్ప గాయాలవ్వడంతో ఆ ప్రాంతమంతా విద్యార్థుల రోదనలతో నిండిపోయింది.'

ఇవి ఇరగవరం మండలం రేలంగి శివారు గుమ్మపాడు వద్ద ప్రయివేటు విద్యాసంస్థ బస్సు ప్రమాదానికి గురైన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలు. దీనికి సంబంధించి స్థానికులు, ఇరగవరం ఎస్ఐ జానా సతీష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

తణుకు పట్టణంలోని శ్రీ సాయి విద్యాసంస్థలకు చెందిన బస్సు పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెరువు, వెలగలవారిపాలెం, పెనుమంట్ర, జుత్తిగ, రామేశ్వరం గ్రామాలకు చెందిన సుమారు 25 మంది విద్యార్థులతో గురువారం ఉదయం పాలి మీదుగా తణుకు బయల్దేరింది. ఈ బస్సు ఇరగవరం మండలం రేలంగి గ్రామ శివారు గుమ్మపాడు వద్దకు వచ్చేసరికి ఒక్కసారిగా అదుపు తప్పి కుడివైపు ఉన్న వరి చేలల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. దీంతో ఆ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ కూలీలు, రైతులు హుటాహుటిన బస్సులోని విద్యార్థులను బయటకు తీసుకొచ్చి రోడ్డుపైకి చేర్చారు. ఈ సమాచారం తెలియగానే తహశీల్దార్ సుందరరాజు, ఇతర అధికారులు, పోలీసు అధికారులు అక్కడికి చేరుకుని, అంబులెన్స్లో గాయాలు పాలైన విద్యార్థులను తణుకులోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న బాదంపూడి స్వరూప (జుత్తిగ), కౌరు పల్లవి (బ్రాహ్మణచెరువు), 8వ తరగతి చదువుతున్న అభిరుప్ రేష్మాంజలి (పెనుమంట్ర), డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న చిరాకు అశోక్ (బ్రాహ్మణచెరువు)లకు బలమైన గాయాలవ్వగా, మిగిలిన వారికి స్వల్పగాయాలయ్యాయి. డ్రాప్ డ్రైవింగ్ వల్లే బస్సు బోల్తా పడిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులకు సంఘటనా స్థలికి చేరుకున్నారు. బస్సు డ్రైవర్పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఫిట్నెస్ లేకుండా బస్సులు నడిపితే కఠిన చర్యలు

గాయపడిన విద్యార్థులకు ఎంఎల్ఎ ఆరిమిల్లి పరామర్శ

విద్యాసంస్థలకు చెందిన బస్సులు ఫిట్నెస్ లేకుండా నడిపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ హెచ్చరించారు. శ్రీసాయి విద్యాసంస్థ బస్సు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు బాధ్యతగా బస్సులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. డ్రైవర్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రైవర్ల తీరును యాజమాన్యాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. చాలామంది బస్సు డ్రైవర్లు సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారని, ఇది సరికాదని హెచ్చరించారు.

'భవ్య భీమవరం' పనులు పూర్తి చేయాలి

15న జిల్లా ఇన్ఛార్జి మంత్రి, మంత్రులచే ప్రారంభోత్సవాలు - కలెక్టర్ చదలవాడ నాగరాణి

సమీక్షిస్తున్న కలెక్టర్ నాగరాణి, జెసి రాహుల్కుమార్రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

భవ్య భీమవరం పేరిట చేపట్టిన అభివృద్ధి పనులను వచ్చే ఆగస్టు 15 నాటికి పూర్తయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆమె భవ్య భీమవరం అభివృద్ధి పనులపై దాతలు, అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే పనులు ప్రారంభించి ఆరు నెలలు దాటిందని, వచ్చే ఆగస్టు 15 నాటికి పనులను పూర్తి చేసేలా కృషి చేయాలని అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆదిత్య పార్క్ పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేసి జిల్లా ఇన్ఛార్జి మంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులతో ప్రారంభోత్సవం చేయించనున్నట్లు తెలిపారు. మూడు ఎకరాలు విస్తీర్ణం కలిగిన మారుతీనగర్ పార్కులో వాకింగ్ ట్రాక్, బ్యూటీఫికేషన్తోపాటు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. కాస్మోపాలిటన్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేయనున్న వంశీకృష్ణ నగర్ పార్క్ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు. పార్కులో వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునే ఆటల పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ఆర్కెఆర్ ఎదురుగా బస్సు బే ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గునుపూడి శ్మశానవాటిక మోక్షథామ్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. కాటన్ పార్క్ ఎడమ వైపు వంతెన దగ్గర నుండి అడ్డ వంతెన వరకు ఉన్న కాల్వ గట్టు ఖాళీ స్థలానికి ఫెన్సింగ్ వేయడంతోపాటు వివిధ రకాల మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అంబేద్కర్ సర్కిల్ ఆర్యుబి కుడివైపు ఖాళీ స్థలంలో వాకింగ్ ట్రాక్, ఎంటర్టైన్మెంట్, ప్లేయింగ్ గేమ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్లాస్టిక్ నిషేధాన్ని ఆరు నెలల క్రితమే ప్రారంభించినా ఇంకా ఎందుకు కట్టుదిట్టంగా అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పింక్ టాయిలెట్ నిర్మాణంలో అవరోధాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, ఎంహెచ్ఒ, ఆర్డిఒ దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. బ్యానర్లను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్కుమార్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారి టి.త్రినాధరావు, డిఇలు, ఎఇలు, టిపిఒ, వివిధ శాఖల అధికారులు, దాతలు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలి

ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి.గోపాలన్

నినదిస్తున్న నేతలు, కార్యకర్తలు

ప్రజాశక్తి - తణుకు

టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు వెంటనే అందించాలని, కూటమి హామీ మేరకు ఇంటి స్థలం పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు వెంటనే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి.గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక నరేంద్ర కూడలి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకపోవడం అన్యాయమన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంక్ నుండి నోటీసులు ఇస్తున్నారన్నారు. తణుకులో ఏఒక్క టిడ్కో ఇల్లు పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్ మాట్లాడుతూ తణుకు మండలం, పట్టణంలో ఇళ్లు లేని వారికి వెంటనే ఇళ్లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్నవారికి పట్టాలివ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, కౌరు పెద్దిరాజు, చింతకాయల బాబూరావు, కర్రి నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి ఎ.అజయకుమారి, నాయకులు ఎం.త్రిమూర్తులు, ధనికొండ శ్రీనివాస్, కె.క్రాంతిబాబు, కామన మునిస్వామి, బళ్ల చినవీరభద్రరావు, అశ్రియ్య, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

పాత బకాయిలకు 'తల్లికి వందనం' జమ చేయొద్దు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

పిల్లల విద్యా ప్రమాణాలు పెంచేందుకు అందించిన 'తల్లికి వందనం' సొమ్మును బ్యాంకర్లు పాత బకాయిలకు జమ చేసుకోవద్దని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి 'తల్లికి వందనం'పై జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకుల అధికారులతో గూగుల్మీట్ ద్వారా ఆమె సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు తమవంతు సహకారం అందించాలన్నారు. సంబంధిత సొమ్ము విద్యార్థుల ఫీజు చెల్లింపులకు మాత్రమే వినియోగించుకోవాల్సి ఉందన్నారు. తల్లులకు ఎవరికైనా బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు ఉంటే వాటికి ఈ సొమ్ము జమ చేసుకోరాదన్నారు. కార్యక్రమంలో ఎల్డిఎం నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

భూసేకరణపై అభ్యంతరాలు పరిష్కారం

జాయింట్ కలెక్టర్ రాహుల్కుమార్రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

ఎన్హెచ్-165 భూసేకరణలో భాగంగా విస్సాకోడేరు, పెన్నాడఅగ్రహారం, శృంగవృక్షం గ్రామాల రైతుల అభ్యంతరాలు పరిష్కరించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్కుమార్రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి 165 నిర్మాణంలో భాగంగా రైతులు లేవనెత్తిన అభ్యంతరాలపై ఆయన తన ఛాంబర్లో జాతీయ రహదారుల అధికారుల సమక్షంలో గురువారం విచారణ చేపట్టారు. భూసేకరణపై జూన్ 14న అభ్యంతరాల గడువు ముగియడంతో, పాలకోడేరు మండలం విస్సాకోడేరు, పెన్నాడ అగ్రహారం, శృంగవృక్షం గ్రామాల రైతులు లేవనెత్తిన ఆరు అభ్యంతరాలపై విచారించారు. జెసి మాట్లాడుతూ అలైన్మెంట్ మార్పు తమ పరిధిలోనిది కాదని, నష్టపరిహారం విషయంలో సర్వే నంబర్ ప్రకారం సమీప ప్రాంతాల్లో గత మూడేళ్లలో జరిగిన లావాదేవీలను చూసి సరాసరిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం చెల్లిస్తామన్నారు. న్యాయబద్ధంగా సకాలంలో పరిహారం ఇప్పించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో ఎన్హెచ్ డిఇఇ ఆర్అండ్బి ఎన్.శ్రీనివాసరావు, పాలకోడేరు తహశీల్దార్ ఎన్బి.విజయలక్ష్మి, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సిహెచ్.రవికుమార్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు



ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - ఉండి

కలుషిత నీరు తాగడం వల్ల కేన్సర్ వంటి భయంకరమైన రోగాలకు గురయ్యే పరిస్థితి ఉందని, వాటి బారిన పడకుండా ఉండేలా శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించేందుకు మైక్రో ఫిల్టర్లను ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. వాంద్రం గ్రామంలో కెనరా బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రూ.5 లక్షల విలువైన మైక్రో ఫిల్టర్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ గ్రామంలోని పరిశ్రమలు, ఆక్వా చెరువుల వల్ల కలుషితనీరు పంట కాలవల్లోకి చేరి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారన్నారు. తాగునీరు అందించేందుకు మైక్రోఫిల్టర్లను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం డ్వాక్రా భవనం ప్రాంతంలో నిర్మించిన బిటి రహదారిని, వాంద్రం-పెదఅమిరం గ్రామాల మధ్య పంట కాలువపై దాతల సహకారంతో నిర్మించిన వంతెనను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి జుత్తిగ నాగరాజు, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు, వాంద్రం సర్పంచి దాసరి వెంకటకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, జనసేన మండల అధ్యక్షులు యడవిల్లి వెంకటేశ్వరరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, నేతలు గురుగుబిల్లి వెంకటసత్యనారాయణ, రెడ్డిపల్లి సత్యనారాయణ, కందుల రాధాబలరామకృష్ణ శ్రీనివాస్, ముదుండి శ్యామ్, యాడంగి ఏసు, కెనరా బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గణపవరం సొసైటీ అధ్యక్షులుగా సురేంద్రకుమార్రాజు



బాధ్యతలు స్వీకరించిన సురేంద్రకుమార్రాజు

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం సొసైటీ అధ్యక్షులుగా కూసంపూడి సురేంద్ర కుమార్రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సొసైటీ భవనంలో ఆయన బాధ్యతలు స్వీకరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి రామకృష్ణంరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో సొసైటీ అభివృద్ధికి నూతన త్రిసభ్య కమిటీ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యాళ్ల సుబ్బారావు, పల్లి వెంకటేశ్వరరావు, కూసంపూడి జగపతిరాజు పాల్గొన్నారు.

కాళ్లకూరు హైస్కూల్లో జెడ్పి ఛైర్పర్సన్ తనిఖీలు

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్లకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం నాణ్యత, బోధనా ప్రమాణాలు, రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు.

పురాతన ఆలయాలు మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకలని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. కాళ్లకూరు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆమె గురువారం సందర్శించారు. ఛైర్పర్సన్కు ఆలయ అర్చకులు, ఇఒ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ పరిసరాల అభివృద్ధి, రహదారి, తాగునీరు, శుభ్రత వంటి అంశాలను పరిశీలించి జెడ్పి నుంచి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, గ్రామ సర్పంచి సాదు శ్రీదేవిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాజీ మంత్రి, ఎంఎల్సి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి - కాళ్ల

గత అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంఎల్సి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. పెదఅమిరంలో వైసిపి తలపెట్టిన 'బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా ఉండి నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. వైసిపి ఉండి ఇన్ఛార్జి పివిఎల్ నరసింహరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడారు. సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు ప్రజలకు ఏంచేసారో చెప్పాలని ప్రశ్నించారు. కూటమి పాలనలో అన్ని రంగాలూ వెనకబడ్డాయన్నారు. జగన్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అందిస్తానని మోసం చేశారన్నారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు తీసేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్సి కవురు శ్రీనివాస్, వైసిపి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, గూడూరి ఉమాబాల, ముదునూరి మురళీ కృష్ణంరాజు, చినమిల్లి వెంకటరాయుడు, పాతపాటి శ్రీనివాసరాజు, మేడిది జాన్సన్, పెంద్ర వీరన్న, వైసిపి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

పోక్సో కేసుల విచారణ త్వరగా చేపట్టాలి

ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్

మాట్లాడుతున్న అశోక్కుమార్

భీమవరం టౌన్: నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్యంగా, మహిళా కేసులు, పోక్సో కేసుల విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ సూచించారు. గురువారం స్థానిక విష్ణు కళాశాల ఆడిటోరియంలో క్రైమ్ రివ్యూ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా పోక్సో కేసులు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాలికల మిస్సింగ్ కేసులు ఉంటే త్వరితగతిన విచారణ చేయాలి ఆదేశించారు. గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుగా వాటిని వినియోగించే వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి నాయకత్వంలో జిల్లా పోలీస్ శాఖ మెరుగైన సేవలందిస్తోందన్నారు. దీంతో రాష్ట్రాల్లోనే అవార్డు అందుకున్నారని తెలిపారు. ఎస్పి మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడంతో పాటు సాంకేతికత సాయంతో ఎన్నో కేసులు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి భీమారావు, డిఎస్పిలు, సిఐలు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

'సంపద తయారీ'ని వినియోగిస్తాం

ప్రజాశక్తి కథనానికి స్పందన

భీమవరం: గరగపర్రులోని సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొస్తామని పాలకోడేరు ఎంపిడిఒ వి.రెడ్డియ్య తెలిపారు. 'నిరుపయోగంగా.. గరగపర్రు సంపద తయారీ కేంద్రం' శీర్షికన ప్రజాశక్తిలో గురువారం కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీనిపై పాలకోడేరు మండల పరిషత్ అధికారులు స్పందించారు. ఎంపిడిఒ రెడ్డియ్యతోపాటు మండల విస్తరణాధికారి రాంప్రసాద్ సంపద తయారీ కేంద్రాన్ని, రహదారిపై చెత్త డంప్ చేసిన ప్రాంతాన్ని పరిశీలించి ఇన్ఛార్జి పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపక్కనే ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామంలో చెత్త ఎప్పటికప్పుడు సేకరించాలని, దానిని కేంద్రంలో వేసి సంపదను సృష్టించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరోసారి సంపద తయారీ కేంద్రం పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

న్యాయమే గెలిచింది : మంత్రి రామానాయుడు

ఆశా వర్కర్లకు అండగా నిలిచిన కేసులో నిమ్మల, పార్టీ శ్రేణులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి - పాలకొల్లు

ఆశా వర్కర్లకు అండగా నిలిచిన మంత్రి నిమ్మల రామానాయుడుపై వైసిపి ప్రభుత్వ హయాంలో పోలీసులు అక్రమంగా పెట్టిన కేసును కొట్టివేస్తూ విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి అనిత గురువారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే.. 2019 ఆగస్టులో వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఆశా వర్కర్లకు న్యాయపరంగా అండగా నిలిచిన మంత్రి రామానాయుడుతో పాటు పలువురు పార్టీ శ్రేణులపై నాడు అక్రమ కేసులు నమోదయ్యాయి. అప్పటి నుంచి మంత్రి రామానాయుడుతో పాటు పలువరు పార్టీ శ్రేణులు ఆరేళ్లుగా విజయవాడ ప్రత్యేక కోర్టుకు హాజరవుతున్నారు. పలు వాయిదాల అనంతరం గురువారం తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సత్యం, న్యాయమే గెలిచిందన్నారు. ఆనాడు పోలీసులు అన్యాయంగా కేసులు నమోదు చేశారన్నారు. తొలిసారి 2014లో, రెండోసారి 2019లో ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో ఎన్నికల కమిషన్కు తనపై ఒక్క ఎఫ్ఐఆర్, కేసు కూడా లేని ఎన్నికల అఫిడవిట్ దాఖలు చేశానని తెలిపారు. మూడోసారి 2024లో మాత్రం తనపై 25 కేసులు నమోదైనట్లుగా అఫిడవిట్ దాఖలు చేయాల్సి వచ్చిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలన కక్షలు, కేసులు, వేధింపులతో సాగిందనడానికి నాపై నమోదైన 25 అక్రమ కేసులే నిదర్శనం అన్నారు. చివరకు సత్యమే గెలుస్తుందని మరోసారి రుజువైందని మంత్రి రామానాయుడు చెప్పారు.

6 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం

ప్రజాశక్తి - భీమవరం

రెండు జిల్లాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ల జాబితాను ప్రభుత్వం ఖరారు చేసింది. పెనుగొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా బడేటి వీరభద్రం (టిడిపి), నూజివీడు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్గా కె.అరుణ (బిజెపి), నరసాపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్గా జక్కం శ్రీమన్నారాయణ (టిడిపి) కైకలూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్గా పెన్మెత్స త్రినాధ్రాజు (టిడిపి), భీమవరం మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్గా కలిదిండి సుజాత (టిడిపి), పోలవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్గా కె.రామారావు (టిడిపి)ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

డెంగీపై అవగాహన

ప్రజాశక్తి - గణపవరం

జాతీయ డెంగీ మాసోత్సవాల సందర్భంగా గురువారం పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో కాశిపాడులో డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎఆర్ కె.పరమేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగీ జ్వరాలు ఎక్కువగా వస్తాయన్నారు. బాధితులకు 102 లేదా అంతకంటే ఎక్కువ జ్వరం, తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పులు, వణుకు బలహీనత అలసట చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. డెంగీ నివారణకు ఇంటి పరిసరాలను పరిశుభ్రత ఉంచుకోవాలని చెప్పారు ట్యాంకులు, సంపులపై మూతలు పెట్టుకోవాలని తెలిపారు. సిద్దాని కోటయ్య, గొట్టాపు రామకృష్ణ, ఆబోతుల అప్పారావు, వంగపండు దుర్గారావు, పిఎంపి సభ్యులు పాల్గొన్నారు.

వంతెన పనుల పరిశీలన

వీరవాసరం: నేలపోగుల గ్రామంలో వంతెన నిర్మాణ పనులను ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని చంద్రశేఖర్ గురువారం పరిశీలించారు. రూ. ఇరవై లక్షల జిల్లా పరిషత్ నిధులతో వంతెన నిర్మాణం జరుగుతోంది. త్వరలోనే వంతెనకు ఇరువైపులా వంతెన అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేసి రాకపోకలకు అవకాశం కలిగిస్తామని ఎంపిపి తెలిపారు. గతంలో ఇక్కడ ఉన్న వంతెన పల్లంగా ఉండడంతో దాని స్థానంలో గ్రామస్తుల అభ్యర్థన మేరకు కొత్త వంతెన నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట టిడిపి మండలాధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాసరావు, మాజీ సర్పంచి లంకపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యాధికారిగా రంగం నాయుడు

కాళ్ల: కాళ్ల పిహెచ్‌సి డాక్టర్ చినమిల్లి రంగం నాయుడుకు ఉత్తమ వైద్యాధికారి అవార్డును కలెక్టర్ సిహెచ్ నాగరాణి అందజేశారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ వైద్యాధికారి రంగం నాయుడు కలెక్టర్ నాగరాణి, డిఎంహెచ్ఒ గీతాబాయి చేతుల మీదుగా ప్రశంసాపత్రం, రూ.7000 చెక్కు అందుకున్నారు. జిల్లాలో ఎక్కువ వేసెక్టమీ కేసులు చేసినందుకు గాను ఈ అవార్డును ప్రదానం చేశారు. ఆయనకు అవార్డు రావడం పట్ల స్థానిక వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు గురువారం హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం: నరసాపురంలో శుక్రవారం వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ కె.మధుకుమార్ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ సరఫరా ఉండదని తెలిపారు. పట్టణంలోని స్టీమర్ రోడ్డు, పొన్నపల్లి, పంటి రేవు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్డు, టేలర్ హై స్కూల్ రోడ్డు, వైఎన్ కాలేజీ, కొండాలమ్మ గుడి రోడ్డు, పాత బజార్, పంజా సెంటర్, చర్చి రోడ్డు, ఎన్‌టిఆర్ ఘాట్ రోడ్డులో సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

తాడేపల్లిగూడెం : విద్యుత్ స్తంభాల లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.నరసింహమూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ హౌసింగ్ బోర్డు పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీ ఫీడర్‌కు సంబంధించి వాణి కాన్వెంట్ దగ్గర, పాతోలువారివీధి, గ్యాస్ పంపు రోడ్డు, కోతి బొమ్మ సెంటర్, ఎఫ్‌సిఐ కాలనీ, విజేత రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాలకొల్లు : ఈ నెల 18వ తేదీ శుక్రవారం స్థానిక శ్రీరామ్ పేటలో విద్యుత్ లైన్లలోని చెట్ల కొమ్మలు తొలగింపు నేపథ్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆ శాఖ ఇఇ కె.మధు బాబు తెలిపారు. బస్టాండ్ ఏరియా, శ్రీరామ్‌పేట, మావుళ్లమ్మపేట, శాంతినగర్, వడాలి వాని పేట, కెనాల్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పెనుగొండ: ఈనెల 18న ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ మండలంలోని పలు గ్రామాల్లో చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపివేస్తున్నట్లు నరసాపురం ఇఇ మధు కుమార్ ప్రకటనలో తెలిపారు. పెను గొండ, వెంకట్రామపురం, సిద్ధాంతం, దొంగరావిపాలెంలో సరఫరా ఉండదని తెలిపారు.

ఉండి : కోలమూరు విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ కోలమూరు సబ్‌స్టేషన్ పరిధిలోని కోలమూరు, పాములపర్రు, ఉప్పులూరు, పాందువ్వ, కలిగొట్ల, ఆరేడు, గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న విద్యుత్ శాఖ ఇఇ ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. యండగండి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో యండగండి, ఉణుదుర్రు గ్రామాలతోపాటు ఆక్వా చెరువుల లైన్లకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

నోట్ పుస్తకాలు అందజేత

పాలకొల్లు రూరల్: పాలకొల్లు మండలం ఎంపిపి స్కూల్ కాపవరం 2 బేసిక్ మోడల్ ప్రైడ్ స్కూల్‌కు మన్యం జగ్గమ్మవారి సత్రం వారు అందించిన నోట్ బుక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి.బేబీ సరోజ గురువారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని మంచి పౌరులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని వి.పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

గణపవరం: గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన గురువారం ఎనేకేపల్లి మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, న్యూట్రిషన్ ఫుడ్ అందజేశారు. క్లబ్ ఆధ్వర్యాన గణపవరం, నిడమర్రు మండలాల్లో పాఠశాలలకు విద్యార్థులకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వెల్లంకి నరేష్, కిలారి రవిబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కెవిఎస్ఎన్.మూర్తి, పాఠశాల హెచ్ఎం సిహెచ్ తులసి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

పెనుమంట్ర: విపరీతమైన వేడి, అకస్మాత్తుగా చల్లగా ఉండే ఈ సీజన్‌లో అందరూ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని పెనుమంట్ర పిహెచ్‌సి డాక్టర్ సంతోష్ రెడ్డి అన్నారు. గురువారం పొలమూరు గ్రామీణ ఆరోగ్య కేంద్రం వద్ద మొబైల్ సేవలు అందించారు. సుమారు 100 మందికి ఓపిలో ఆరోగ్య సేవలు పొందారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు సుధారాణి, లక్ష్మి, ఎంఎల్‌హెచ్ పి.శ్రీనివాస్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టేరులో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటన

పెనుమంట్ర: జిల్లా నుంచి వచ్చిన స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ బృందం సభ్యులు మార్టేరు గ్రామ పంచాయతీ పరిధిలో 9 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు తనిఖీలు చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, పిహెచ్‌సి, బసంతిదేవి జెడ్‌పి గర్ల్స్ హైస్కూల్, అంగన్వాడీ కేంద్రాలు తదితర వాటిని పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి కె.సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

వార్డుల్లో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

నరసాపురం: పట్టణంలోని 17, 21వ వార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు నేతృత్వంలో విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కార్యక్రమం ప్రధాన ఉద్దేశాలు, ప్రజల సమస్యలు అవి పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమతుల్యతతో కూడిన పాలన అందుబాటులోకి వస్తోందని చెప్పారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, ఉచిత విద్యుత్, పింఛన్లు, అమ్మఒడి తరహా పథకాలు, విద్యుత్, నీటి పారుదల రంగాల్లో పెట్టుబడులు వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, మాజీ ఎఎంసి ఛైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌లు అందజేత

ఉండి: సమాజంలో విద్య, వైద్యం రెండూ అతి కీలక మైనవని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు లయన్ డాక్టర్ గాదిరాజు రంగరాజు, పెన్మెత్స రంగప్రసాదరాజు అన్నారు. గురువారం కోలమూరులో హైస్కూల్ విద్యార్థులకు దాతలు గంద్రాజు రాజేష్ వర్మ, పాము రవికుమార్ ఆర్థిక సాయంతో రూ.12 వేల విలువైన బస్‌పాస్‌లు క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ అధ్యక్షత వహించారు. దాత పాము రవికుమార్ మాట్లాడారు. కూనపరాజు రామచంద్రరాజు, సత్తి బ్రహ్మారెడ్డి, జి.రాము, భూపతిరాజు హరనాధ రాజు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధికి కృషి : ఎంఎల్ నాయకర్

మొగల్తూరు: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. మొగల్తూరులోని పెనుమత్స రంగరాజ జెడ్‌పి ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, రోడ్లు, వైద్య సేవలు, ప్రభుత్వ పాఠశాలలు తదితర వాటిని అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మావుళ్లమ్మ జాతర

భీమవరం టౌన్: భీమవరం 37వ వార్డు యాదవుల వీధిలో గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మావుళ్లమ్మ అమ్మవారి 50వ జాతర మహోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు జాతరను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు పునకల శ్రీనివాస్, ఎస్.కాశీ, ప్రసాద్‌రావు, ఎస్ చంటి పాల్గొన్నారు.

పేరుకే పంట కాలువ!

ఆక్వా వ్యర్థాలు, చెత్తాచెదారాలతో బొండాడ పంట కాలువ కలుషితం
పూడుకుపోతున్న కాలువ
అధికారులు, నీటి సంఘాల పర్యవేక్షణ శూన్యం

కాలువలోకి వదిలిన ఆక్వా కలుషితనీరు

ప్రజాశక్తి - కాళ్ల

పంటలు, ఆక్వా సాగులో మితిమీరిన రసాయనాల వినియోగంతో పశ్చిమ డెల్టాలో కాలువలు కాలుష్య కారకాలుగా మారిపోతున్నాయి. కాలుష్యాన్ని అరికట్టాలని, , కాలువలను శుభ్రం చేయాలని, మురుగునీటిని శుద్ధి చేయాలని రైతులు కోరుతున్నా అటు అధికారులు, ఇటు నీటి సంఘాల అధ్యక్షులు పట్టించుకోని పరిస్థితి. పంటలు, ఆక్వా సాగులో రసాయనాల అధిక వినియోగం వల్ల పంట కాలువలు కాలుష్యానికి గురవుతున్నాయని, దీనికితోడు మురుగునీటిని పంట కాలువల్లోకి వదలడంతో నీరు కలుషితమతోంది.

వేలాది ఎకరాలకు సాగు నీటిని, పది శివారు గ్రామాల ప్రజలకు తాగు నీందించే బొండాడ పంట కాలువ జక్కరం నుంచి గోగుతిప్ప వరకూ పూడుకుపోయింది. ఆక్వా చెరువులు, గృహాల నుంచి వదిలే మురుగునీటితో కలుషితమైపోయింది. పూడిక, వ్యర్థాల పారబోత కారణంగా వర్షాకాలంలోనూ సాగునీరందక కాలువ కింద సాగుచేస్తున్న రైతులు సతమతమవుతున్నారు. పూడిక తొలగించాలని అధికారులను కోరుతున్నారు.

ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం..

పంట కాలువలు కలుషితం కావడం మండలంలోని పలు ప్రాంతాల్లో రైతులు, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర సమస్యగా మారింది. చెత్తాచెదారాలు పంట కాలువల్లోకి విడుదల కావడం వల్ల నీరు కలుషితమవుతోంది. దీంతో తాగునీరు కూడా కలుషితమవుతోంది. రైతులు, పశువులు ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోంది.

గుర్రపు డెక్కతో పూడుకుపోయిన బొండాడ పంట కాలువ

అధికారులు, నీటి సంఘాల పర్యవేక్షణ శూన్యం..

కాళ్ల మండలంలోని పది శివారు గ్రామాలకు తాగు, సాగు నీరందించే బొండాడ పంట కాలువ ప్రస్తుతం కలుషితమయంగా మారింది. ఈ కాలువ పరిధిలో బొండాడ, లక్ష్మీ నరసింహపురం, మాలవానితిప్ప నీటి సంఘాలు ఉన్నాయి. జక్కరం నుంచి మాలవానితిప్ప శివారు గోగుతిప్ప వెళ్లే సరికి పంట కాలువ గట్లు కుచించుకుపోయాయి. దీనికితోడు కాలువలో గుర్రపు డెక్క పేరుకుపోయింది.

పంట కాలువ పంట బోదెల మాదిరిగా తయారైంది. అధికారులు, నీటి సంఘాల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ పంట కాలువను ఆనుకుని పలువురు చేపలు, రొయ్యల చెరువులు తవ్వేశారు. ఏది కాలువ గట్టో, ఏది చెరువు గట్టో అర్థంకాని పరిస్థితి. కాలువను అనుకుని పలు ప్రాంతాల్లో ఇళ్లు, పెద్ద షెడ్లు నిర్మించారు. పంట కాలువ పక్కన నివసించేవారు తమ ఇళ్లల్లోని చెత్తను కాలువలోకి పడేస్తున్నారు. ఆక్వా చెరువుల కలుషిత నీటిని పంట కాలువలోకి యథేచ్ఛగా వదిలేస్తున్నారు. పలు గ్రామాల్లోని మురుగునీటిని సైతం ఈ కాలువలో కలిపేస్తున్నారు. దీంతో శివారు గ్రామాలకు తాగు నీరందించే పంట కాలువ పూర్తిగా కాలుష్యమయమైంది.

ఇటీవల గోగుతిప్ప, మాలవానితిప్పలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వెళ్లినప్పుడు డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘు రామకృష్ణరాజు పంట కాలువను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఇరిగేషన్, డ్రెయినేజీ అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనిపిస్తున్నది కాలువ గట్టో, చెరువు గట్టో అర్థం కావడం లేదన్నారు. కాలువలోని చెత్తా చెదారాలను తొలగించాలని, గట్టును ఆక్రమించి ఉన్న నిర్మాణాలను వెంటనే తొలగించడంతోపాటు కాలువ గట్టునూ వదలని ఆక్వా చెరువుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి విషయంలో ఎవరూ తప్పు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వెంటనే సంబంధిత రైతులతో మాట్లాడి కాలువ గట్టును నాలుగు నుంచి ఆరు మీటర్ల మేర వెడల్పు చేయాలని అధికారులు, ఆయా పంచాయతీ సర్పంచులు, నీటి సంఘాల అధ్యక్షులకు ఆదేశాలు జారీచేశారు.

మొగల్తూరులో అన్నదానం

మొగల్తూరు : మొగల్తూరులోని కోట రోడ్డులోని దత్తసాయి మందిరంలో గురువారం అన్న సమారాధన చేశారు. యాత్రికులు బాబాను దర్శించుకుని దత్తసాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

దస్తావేజులు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ ఏరియా, శివరావుపేట, దాసరి కమర్షియల్ కాంప్లెక్స్, 4వ ఫ్లోర్, డోర్‌నెం.3-14-3 కాపురస్తులు దాసరి తరుణ్‌గారి భార్య దాసరి యామిని తేజస్విని అను నా యొక్క ఓరిజినల్ దస్తావేజులు పోయినవి. ఓరిజినల్ దస్తావేజు నెం.క్రిష్ణాజిల్లా, మచిలిపట్నం మండలం, గారాల దిబ్బ గ్రామ పంచాయితీ ఏరియాలోని బందరు వెస్ట్ మున్సిపల్ లిమిట్స్ వెలుపల ఏరియాలో గల రీ సర్వేనెం.233లో గల పురా య.4-06 ట్లులో మీకు విక్రయించిన య.2-00ట్లు స్థిరాస్తి శేరిపల్లం భూమికలదు. సదరు ఆస్తికి సంబందించిన నా పేరున గలది. 22-03-2024 సం॥తేదీ నాటి నెం.21176/2024 గల ఓరిజినల్ దస్తావేజును ది.4-07-2025 తేదీన ఒక కవరులో పెట్టుకొని మా ఇంటి వద్ద నుండి గునుపూడి మార్కెట్ యార్డ్ దగ్గర ఉన్న సబ్‌రిజిస్ట్రారు ఆఫీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో నర్సయ్య అగ్రహారం పరిసర ప్రాంతాలలో సదరు దస్తావేజు పెట్టిన కవరు పడిపోయినది. ఎంతవెతికినను దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

దాసరి యామిని తేజస్విని, W/o.దాసరి తరుణ్, డోర్‌నెం.3-14-3, దాసరి కమర్షియల్ కాంప్లెక్స్, 4వ ఫ్లోర్, శివరావుపేట, భీమవరం, ప.గో.జిల్లా.

సొసైటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తా

ఎస్ఐ పర్రు సొసైటీ ఛైర్మన్ సత్యనారాయణరాజు

ప్రజాశక్తి - పెనుమంట్ర

గతంలో మూడు సార్లు మండలంలోని సోమరాజు ఇల్లింద్రపర్రు పిఎసిఎస్ ఛైర్మన్‌గా విశేష సేవలందించిన నడింపల్లి సత్యనారాయణ రాజు నాలుగోసారి ఆ పదవికి నియమితులయ్యారు. ఆయన తొలిసారి 1978లో, తర్వాత 1987లో, 1995లో పదవీ బాధ్యతలు చేపట్టాలు. 1992లో డిసిఎంఎస్ ఛైర్మన్‌గా, 1995లో డైరెక్టర్‌గా రైతులకు సేవలు అందించారు. 1979 - 80లో ఎన్‌సిడిసి నిధులతో సొసైటీ భవనాన్ని, 1987లో సొసైటీ కార్యాలయ భవనాన్ని నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఎన్‌టిఆర్ నాయకత్వంలో సొసైటీల్లో రైతులకు సింగిల్ విండో పేరిట అన్ని సేవలందేలా చేసినందుకు తనను ఢిల్లీ వరకూ పంపారని తెలిపారు. సొసైటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

పితానికి కృతజ్ఞతలు

పొలమూరు సొసైటీ ఛైర్మన్ కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - పెనుమంట్ర

సొసైటీ సభ్యుని సేవలందించిన తనకు ఈ సారి ఛైర్మన్ అవకాశం ఇచ్చిన ఎంఎల్ఎ పితానికి కృతజ్ఞతలు చెబుతున్నానని పొలమూరు పిఎసిఎస్ ఛైర్మన్ కండిబోయిన శ్రీనివాస్ అన్నారు. అప్పట్లో తమ హయాంలో సొసైటీ భవన నిర్మాణం జరిగిందన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో నడిచే పాల కేంద్రం సత్వర అభివృద్ధి, రైతులకు సేవలు అందించడంతో పాటు, సొసైటీకి చెందిన గొడౌన్ పైఅంతస్తు నిర్మిస్తామన్నారు.

ఆదిత్యలో ఘనంగా ఎఐ అన్ ప్లగ్డ్ ఈవెంట్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేత

టెక్నాలజీ భవిష్యత్తును పట్టాలెక్కించే దిశగా ఆదిత్య డిగ్రీ కళాశాల ఒక అడుగు ముందుకేసిందని కళాశాల ప్రిన్సిపల్ ఇ.లక్ష్మీ సరోజ అన్నారు. నేషనల్ ఎఐ డే సందర్భంగా గురువారం కాలేజీలో ఎఐ అన్ ప్లగ్డ్ 2025 పేరుతో ప్రత్యేకమైన ఇంటెర్నల్ ఈ వెంట్‌ను ఎఐ విభాగం విద్యార్థులు స్వయంగా డిజైన్ చేసి, రూపొందించి, విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. వారు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులను ప్రెజెంట్ చేస్తూ ఎఐ టెక్నాలజీ వాస్తవ ప్రపంచంలో ఎలా ఉపయోగపడుతుందో చూపించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎఐ శక్తివంతమైన సాధనం, కానీ మనం అప్డేట్ అవుతూ కమాండింగ్ నేర్చుకుంటే మనమే దాన్ని మించిన వాళ్లమవుతామన్నారు. ప్రిన్సిపల్ పి.లక్ష్మీసరోజ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎఐ మానవుడిలా మారబోతుందన్నారు. ప్రతి విద్యార్థీ కూడా ఈ ఫీల్డ్‌లో అవకాశాలను గ్రహించాలన్నారు. ఈ వెంట్‌లో పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ కె.కృష్ణ, డేటా సైన్స్ హెచ్ఒడి కె.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

ముల్లపర్రు సొసైటీ ఛైర్మన్‌గా లోకేశ్వరరావు

ప్రజాశక్తి - పెనుగొండ రూరల్

ముల్లపర్రు సొసైటీ ఛైర్మన్‌గా గుత్తుల లోకేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా వెంకటేశ్వరరావు, నెక్కంటి భాస్కరరావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్, సభ్యులు మాట్లాడుతూ ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ నేతృత్వంలో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని, రైతులకు మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు.



ప్రమాణ స్వీకారం చేసిన ముల్లపర్రు సొసైటీ ఛైర్మన్, సభ్యులు

శరవేగంగా వంతెన నిర్మాణ పనులు : సర్పంచి

కాళ్ల: పెదఅమిరంలో నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని సర్పంచి సోమేశ్వరరావు తెలిపారు. పెదఅమిరంలో సత్రం ఎదురుగా పంచాయతీ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న వంతెన పనులను గురువారం ఆయన పరిశీలించారు. గతంలో ఈ ప్రాంతంలోని తూములతో వంతెన ఉండేదని, దీని స్థానంలో శాశ్వత ప్రాతిపదికన కాంక్రీటు బ్రిడ్జ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పూర్తి నాణ్యతతో పనులు చేస్తున్నామన్నారు.

వెంపటాపునకు పురస్కారం

తణుకు: హైదరాబాద్ 'సామల లక్ష్మయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్" వారు నిర్వహించిన ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటేషన్లో వెంపటాపు ఇఫ్ ఐ వేర్ టు బి బోర్న్ టుమారో శీర్షికతో వేసిన చిత్రం పదివేల రూపాయల నగదు బహుమతి గెలుచుకుంది. ఈ నెల 14, 15, 16 తేదీలు నెహ్రూ ఆర్ట్ గ్యాలరీ హైదరాబాద్‌లో జరిగిన ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో భాగంగా ఈనెల 16న వెంపటాపు నగదు, పురస్కారం, జ్ఞాపిక ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెంపటాపు మాట్లాడారు. ముఖ్యఅతిథి డాక్టర్ మామిడి హరికృష్ణ, డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ లాంగ్వేజ్ కల్చర్ జివి.శ్యామ ప్రసాద్ లాల్, జాయింట్ సెక్రటరీ మహాత్మ జ్యోతిరావు పూలే ఆయనకు పురస్కారం అందించి అభినందించారు.

ఘనంగా జనసేన నేత రత్నం పుట్టిన రోజు

ఆకివీడు : జనసేన నాయకులు, మాజీ డిసిసిబి ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు (రత్నం) జన్మదిన వేడుకలు గురువారం ఆయన నివాసం కుప్పనపూడిలో జనసేన నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. రత్నం నివాసంలో లేకపోవడంతో కేకు కట్ చేసి ఆయనకు వీడియోలో శుభాకాంక్షలు తెలిపారు. గొల్లపల్లి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ముత్యాల రత్నం సోదరి కాశీ విశాలాక్షి గొల్లపల్లి ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున వికలాంగులకు ఐదు ట్రై సైకిళ్లు అందజేశారు. ఎఎంసి వైస్ ఛైర్‌పర్సన్ గవర లక్ష్మి, కుప్పనపూడి సర్పంచి ముత్యాల అనురాధ శివయ్య, జనసేన మండల అధ్యక్షులు అల్లాడి బాలాజీ పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉండాలి

తణుకు: దేశంలో వ్యవసాయరంగంపై ఆధారపడి అరవై శాతం మంది రైతులు జీవిస్తున్నారని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. వారికి ఇన్‌పుట్ డీలర్లు, పెస్టిసైడ్స్ దుకాణాల యజమానులు అండగా నిలబడాలని కోరారు. గురువారం తణుకులోని చిట్టూరి హెరిటేజ్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిప్లమో కోర్సులో ఉత్తీర్ణులైన ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవంలో ఎంఎల్ఎ పాల్గొని మాట్లాడారు. పంటకు తెగుళ్లు సోకిన సమయంలో ఏ మందు వినియోగించాలనే సలహాలు, సూచనలు రైతులకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ ఏరియా, శివరావుపేట, డి.ఎన్.ఆర్.కాలేజీ వెనుక రామలక్ష్మణనగర్, భీమాల వారి వీధి, డోర్‌నెం.25-9-245/1 కాపురస్తులు అప్పక అనంత వెంకటరత్న ఫణిందర్ గారి భార్య అప్పక మాధురి అను నా యొక్క ఓరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెం.క్రిష్ణాజిల్లా మచిలిపట్నం మండలం, గారాల దిబ్బ గ్రామ పంచాయితి ఏరియాలోని బందరు వెస్ట్ మున్సిపల్ లిమిట్స్ వెలుపల ఏరియాలో గల రీ సర్వే నెం.233లో గల పూరా య.4-06ట్లులో మీకు విక్రయించిన య.2-06ట్లు స్థిరాస్తి శేరిపల్లం భూమి కలదు. సదరు ఆస్తికి సంబంధించిన నా పేరున గల ది.22-03-2024 సం॥తేది నాటి నెం.21176/2024రు గల ఓరిజినల్ దస్తావేజును ది.4-07-2025 తేదీన ఒక కవరులో పెట్టుకొని మా ఇంటి వద్ద నుండి గునుపూడి మార్కెట్ యార్డ్ దగ్గర ఉన్న సబ్‌రిజిస్టరు ఆఫీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో నర్సయ్య అగ్రహారం పరిసర ప్రాంతాలలో సదరు దస్తావేజు పెట్టిన కవరు పడిపోయినది. ఎంతవెతికినను దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

అప్పక మాధురి, W/o.అప్పక అనంత వెంకటరత్న ఫణీందర్
డోర్‌నెం.25-9-245/1, రామలక్ష్మణనగర్,
భీమవరం, ప.గో.జిల్లా.

IN THE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE : ELURU, WEST GODAVARI DISTRICT
E.P.No.116/2024
in
ARBITRATION CASE
No.ARC/FSBFL/1314/2022
(On the file of Arbitral Triunal of Justice of Thiru A.Manivasakan, Villivakkam, Chennai, Tamil Nadu)

Between:
M/s.Five Star Business Finance Limited
Represented by it's Authorized Signatory
...DHr/Petitioner/Claimant
And
1.Killada Satish
2.Killada Vijaya Lakshmi ...JDR's/Respondent

పై నెంబరు గ్రంథములో జె.డి.ఆర్. స్వాధీన హక్కు భక్తములో ఉన్న ఈ దిగువ ఇ.పి షెడ్యూలు ఆస్తిని ది.11-08-2025వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట బహి రంగముగా వేలము వెయ్యబడును. కావున వేలముపాటలో పాల్గొనే వారు తమ ఆధార్ కార్డుతో ఉదయం గం.10.30 ని॥లకు వచ్చి వేలములో పాల్గొనవలసిందిగా కోర్టు ఆర్డరు ప్రకారం ఇందుమూలముగా తెలియజేయడమైనది.

SCHEDULE

All that piece and parcel of the Vacant land bearing Plot No.46, Situated in Polasanipalli Village an gram panchayat, Bhimadolu mandal, West Godavari District, Comprised in R.S.286, GP.No.15/2006, land measuring an extent of 222 sq yards or sq meter, and Bounded on the :
North : Plot No.45-50 feet,
West : Plot No.41-40 feet,
East : Plot No.33 feet width Road - 40 feet.
South : Plot No.47-50 feet.
With all easementary rights there on.

The above property is situated with in the Registration District of West Godavari present Eluru District and Registration Sub-Registrar of Bhimadole.
D.H.R Value of Rs.16,00,000
Amina Value is Rs.15,00,000

గొర్రెల సతీష్ (GSKN),
అడ్వకేట్, ఏలూరు.
సెల్: 9848611998

కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
భీమవరం బ్రాంచ్,
బ్రాంచ్ చిరునామా : ప్లాటు నెం.4, యస్‌విఆర్ టవర్స్, జె.పి.రోడ్, భీమవరం, ఆంధ్రప్రదేశ్-534201
ఫోన్: 08816-297744, 7625013254
e-Mail : bhimavaram@canfinhomes.com
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) స్థిరాస్తి కొరకు

[illegible] రూ.23,48,144/- [illegible]

తేది : 08.07.2025
ప్రదేశం : భీమవరం
సం/- అధీకృత అధికారి
కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

'సర్పంచి ఆమోదం లేకుండానే ఉపాధి పనులు'

ప్రజాశక్తి - ఉండి

గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచి సంతకం లేకుండా, అతని ఆమోదం పొందకుండానే ఉపాధి పనులు ఎలా చేస్తారని పలువురు విస్మయానికి గురయ్యారు. ఉప్పులూరు గ్రామంలో గురువారం నిర్వహించిన ఉపాధి చట్టంపై గ్రామ సభలో ఎస్ఆర్‌పి అచ్యుతరావు మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను సుమారు రూ.24 లక్షల విలువైన 40 పనులను నిర్వహించారని, ఇందులో సుమారు 17 లక్షల రూపాయలు అధిక చెల్లింపులు జరగ్గా, మస్తర్ మిస్టేక్‌లు, ఒక బినామీ ఖాతా ఉందని తెలిపారు. ఈ పనులు సర్పంచి యర్రా దుర్గారావు సంతకం లేకుండా, ఏ పని చేస్తున్నారో ఆయనకు చెప్పకుండా చేశారని, ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచి దుర్గారావు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామ్ ను ఉపాధి పనుల వివరాలు అడిగితే వివరాలు చెప్పకుండా సంతకాలు చేయాలని తనపై ఒత్తిడి తెచ్చాడని, తాను సంతకం చేయకుండా శ్యాంపై డ్వామా ఎపిడికి ఫిర్యాదు చేశానని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని పలువురు జనసేన నాయకులతో తనకు రాయబారం నడిపాడని దేనికీ లొంగక పోవడంతో ఎస్‌సిలను తిట్టాను అనే అపవాదు వేశాడని దుర్గారావు వివరించారు. కోలమూరు నీటి సంఘం అధ్యక్షులు యర్రా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సర్పంచి సంతకం లేకుండా అధికారులు ఏవిధంగా ఉపాధి పనుల నిధులను విడుదల చేస్తారని దీనిపై వివరణ ఇవ్వాలని లేని పక్షంలో ఎంఎల్ఎ దృష్టికి తీసుకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ఎపిఒ ఒమేగా రాజు మాట్లాడుతూ సర్పంచి సంతకం చేయలేదనే విషయం తనకు తెలియదని శనివారం జరిగే మండల స్థాయి సామాజిక తనిఖీలు డ్వామా పీడీ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి ఉప్పులూరు గ్రామ అధ్యక్షులు లోకం సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాస్, ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No.18/2024
(Debtor Insolvency)

Between:
తాడికొండ నాగేశ్వరరావు ...పిటీషనర్
అండ్
శ్రీ చల్లంచర్ల రామాంజనేయగుప్త & 14 అదర్స్ ...రెస్పాండెంట్స్

To.
4th Respondent :
Sri Kasireddi Syambabu, S/o.Ramarao, Male, Age 60 Years, Business, R/o.N.S.Raju Apartment, Housing Board colony, Tadepalligude, W.G.Dt., A.P. Mobile No.9440111189, 8074126899.

పై నెంబరు గల గ్రంథములో మహారాజశ్రీ కోర్టు ద్వారా 4వ రెస్పాండెంట్‌కి పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మహారాజశ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ఉత్తర్వుల ప్రకారము ది.24-07-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట తమరు స్వయంగా గానీ, లాయరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపర్చవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

//By the Court Order//
Sd/- Ungarala Siva Kumar
Tadepalligudem, Advocate for Petitioner,
Dt:18-07-2025 Cell:9246665718/19.

IN THE COURT OF THE 3rd ADDL. DISTRICT JUDGE, BHIMAVARAM
Appeal No.6/2024

బిట్వీన్ :
కట్టానాగరాజు & అనదర్ ...అప్పిలెంట్లు
And
వేగేశ్న వంకట క్రిష్ణంరాజు & అదర్స్ ...రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు అడ్రస్ :
2వ రెస్పాండెంట్ : మోటుపల్లి శ్రీనివాస్, S/o.చిన్న సత్యన్నారాయణ, భీమవరం.
4వ రెస్పాండెంట్ : CH.దుర్గాప్రసాద్, S/o.అచ్చయ్య, గునుపూడి, భీమవరం.
5వ రెస్పాండెంట్ : దేశిన వెంకట్రావు, S/o.సాంబశివరావు, వడలి, ముదునేపల్లి మండలం, కృష్ణాజిల్లా.
6వ రెస్పాండెంట్ : బొర్రా నరసింహరావు, S/o.వీరభద్రరావు, పాలకొల్లు, పాలకొల్లు మండలం టౌన్.

పై నంబరు దావాలో వాదికి పలుమార్లు కోర్టు ద్వారా మీకు సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా నిరాకరించినందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసు అమలు చేయడమైనది. కావున పైకోర్టు వారి ఎదుట ది.11-08-2025 ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై పై దావా గ్రంథంలో మీ సమాధానం తెలియజేయవలెను. లేని యెడల మీ పై శ్రీకోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానము చేయుదురు అని ఇందుమూలంగా మీకు తెలియచేయటమైనది.

ఆరేపల్లి ఏడుకొండలు
అడ్వకేట్, బొండాడ.
కాళ్ళ మండలం, ప.గో.జిల్లా.

కోర్టు ప్రకటన
BEFORE THE WORKMENS COMPENSATION AUTHORITY ELURU, DT.,
(ASST. COMMISSIONER OF LABOUR, ELURU)
W.C.No.3/2025

Between:
1.Dowluri Jyothi and Others ...Petitioners/ Applicants
And
1.Sri Chigurupati Nagaraju and another ...Respondents/Opp.Parties

1st Respondent: Chigurupati Nagaraju, S/o.Venkateswara Rao, Hindu, Male, Aged not known, Owner of Tractor and Trailer bearing No.AP 37 TC 4639 and AP 27 TU 9128, R/o.D.No.3-149, Bhimadole Village and Mandal, Eluru Dist.

పై నెంబరు దావా గ్రంథములో 1వ రెస్పాండెంట్ ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు (సబ్‌స్టిట్యూట్ సర్వీస్) పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు అమలుకు ది.15-07-2025న ఆర్డరు వేసినారు. ది.04-08-2025 తేదీన వాయిదా మీరు పై వాయిదా తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పైకోర్టులో స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీపై పరోక్షమున తీర్మానించబడును.

G.Krishnaprasadrao
Advocate, Bhimadole (M)
Eluru Dist., A.P. Cell:8923456777